

# శ్రీ కేదారేశ్వర వ్రతం

# శ్రీ కేదారేశ్వర వ్రతం

## కేదారేశ్వర వ్రతం

కేదారేశ్వర వ్రతం హిందువులు ఆచరించే విశిష్టమైన వ్రతాలలో ఒకటి. కార్తీక మాసంలో చంద్రుడు కృత్తిక నక్షత్రంతో కలిసిన రోజు కార్తీక పౌర్ణమి పండుగగా నిర్వహించబడుతుంది. ఈ పవిత్ర రోజున భక్తులు కఠిన ఉపవాసం పాటించి, కేదారేశ్వరుని రూపంలో శివుడిని ధ్యానిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం ద్వారా భక్తులు అష్టైశ్వర్యాలు మరియు అన్నవస్తులకు లోటులేకుండా జీవితం సాగుతుందని విశ్వసించబడింది.

## వ్రత మహత్యం

పురాణ కథనాల ప్రకారం, కేదారేశ్వర వ్రతం పాటించడం వలన పార్వతీదేవి శివుని అర్ధాంగిగా నిలిచినది. ఈ వ్రతం ఆచరించడం ద్వారా భక్తులు తమ జీవితంలో శ్రేయస్సు మరియు శాంతిని పొందుతారు. శివపార్వతుల కటాక్షాన్ని పొందాలనే ఉద్దేశంతో ఈ వ్రతాన్ని నియమానుసారం నిర్వహిస్తారు.

## వ్రత విధానం

1. కార్తీక పౌర్ణమి రోజున ఇంటిల్లిపాదీ కఠోర ఉపవాసం ఉండాలి.
2. శివుడి కోసం ప్రత్యేక అలంకరణ చేసి కేదారేశ్వరుని విగ్రహం లేదా లింగాన్ని పూజించాలి.
3. పూజలో శివుని శ్లోకాలు మరియు కేదారేశ్వర వ్రత కథను వినాలి లేదా పఠించాలి.
4. వ్రతం పూర్తి అయిన తరువాత నక్షత్ర దర్శనం చేయడం ముఖ్యమైనది.
5. పూజలో సమర్పించిన నైవేద్యాన్ని స్వామికి అర్పించి, ఆ తర్వాత ప్రసాదంగా తీసుకోవాలి.

## ఫలితాలు

ఈ వ్రతాన్ని నిష్ఠగా పాటించడం వలన భక్తులు జీవన సాఫల్యాన్ని పొందుతారు. అష్టైశ్వర్యాలు, కుటుంబ సౌఖ్యం మరియు ఆధ్యాత్మిక అభివృద్ధి సాధించబడతాయని విశ్వసించబడింది. భక్తుల ఆకాంక్షలను తీర్చే శక్తి ఈ వ్రతానికి ఉందని పండితులు పేర్కొంటున్నారు.

కేదారేశ్వర వ్రతం అనుసరించడం ద్వారా భక్తులు శివుని కటాక్షాన్ని పొందుతారని, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను పెంచుకోవచ్చని భావిస్తారు.



www.paripurnananda.com

## పూజావిధానం

**పూర్వాంగం - పసుపు గణపతి పూజ**

శ్రీ మహాగణాధిపతయే నమః

శ్రీ గురుభ్యో నమః

హరిః ఓం శుచిః :-

**శుచిః** :-

అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాం గతోపివా

యః స్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరః శుచిః

పుండరీకాక్ష పుండరీకాక్ష పుండరీకాక్షాయ నమః

గోవిందేతి సదా స్నానం గోవిందేతి సదా జపం

గోవిందేతి సదా ధ్యానం సదా గోవింద సంకీర్తనం ఘంటానాదం :-

**ఘంటానాదం** :-

అగమార్థం తు దేవానాం గమనార్థం తు రక్షసాం

కురుఘంటారవం తత్ర దేవతాహ్వాన లాంఛనమ్ దీపారాధనం :-

**దీపారాధనం** :-

దీపస్త్వం బ్రహ్మ రూపోసి జ్యోతిషాం ప్రభురవ్యయః

సౌభాగ్యం దేహి పుత్రాంశ్చ సర్వాన్కామాంశ్చ దేహి మే

భో దీప దేవి రూపస్త్వం కర్మ సాక్షీ హ్యావిఘ్నకృత్

యావత్పూజాం కరిష్యామి తావత్వం సుస్థిరో భవ

దీపారాధన ముహూర్తః సుముహూర్తోస్తు

పూజార్థే హరిద్రా కుంకుమ విలేపనం కరిష్యే

వాగర్థా వివ సంపృక్తౌ వాగర్థః ప్రతిపత్తయే

జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః

గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం

ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే

అగజానన పద్మార్కం గజాననమహర్నిశం

అనేకదం తం భక్తానాం ఏకదంతముపాస్మహే

వక్ర తుండ మహా కాయ సూర్య కోటి సమ ప్రభ

నిర్విఘ్నం కురుమే దేవ సర్వ కార్యేషు సర్వదా

ఓం గణానామ్ త్వా గణపతిగ్మ్ హవామహే కవిం కవీనామ్ ఉపమశ్ర వస్తవమ్

జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆ నః శృణ్వన్నూతిభి స్సీద సాదనమ్

దేవీం వాచమజనయన్త దేవాస్తాం విశ్వరూపాః పశవో వదన్తి

సానో మంద్రేషమూర్జందుహానా ధేనుర్వాగస్మానుప సుష్టుతైతు

యశ్శివో నామ రూపాభ్యాం యా దేవీ సర్వ మంగళా

తయోః సంస్మరణాన్నిత్యం సర్వదా జయ మంగళం

తదేవ లగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం

తదేవ విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే తేంఘ్రియుగం స్మరామి

ఆపదామప హర్తారం దాతారం సర్వ సంపదాం

లోకాభిరామం శ్రీ రామం భూయో భూయో నమామ్యహం

లాభస్తేషాం జయస్తేషాం కుత స్తేషాం పరాభవః

ఏషాం ఇందీవరశ్యామో హృదయస్థో జనార్దనః

సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే

శరణ్యే త్ర్యంబకే గౌరీ నారాయణి నమోస్తుతే

**ఆచమనం:**

ఓం మహేశ్వరాయ నమః

ఓం మహాదేవాయనమః

ఓం సర్వేశ్వరాయనమః

ఓం శివాయనమః

ఓం శంకరాయనమః

ఓం శాశ్వతాయనమః

ఓం పశుపతేనమః

ఓం ఉమపతేనమః

ఓం బ్రహ్మా ధిపతే నమః

ఓం పరమేశ్వరాయనమః

ఓం భస్మాం గరాగాయనమః

ఓం మహేష్వాయనమః

ఓం నిత్యాయనమః

ఓం శుద్ధయన ద్ధ మః

ఓం మృత్యుం జయాయనమః

ఓం భూతేశాయనమః

ఓం మృదాయనమః

ఓం శర్వాయనమః

ఓం సదాశివాయనమః

ఓం అభవాయనమః

ఓం సర్వజ్ఞాయనమః

ఓం భీమాయనమః

ఓం వాసుదేవాయనమః

ఓం త్రిపురాంతకాయనమః

ఓం నమః పార్వతీపతయే హరహర మహాదేవ శంభో శంకరాయ నమ

ఓం శ్రీలక్ష్మీ నారాయణాభ్యాం నమః ,

ఓం శ్రీ ఉమామహేస్వరాభ్యా మ్నమః

ఓం శ్రీవాణీహిరణ్యగర్భాభ్యాం నమః,

ఓం శ్రీ శచీపురందరాభ్యాం నమః

ఓం శ్రీ అరుంధతీవశిష్ఠాబ్యాం నమః,

ఓం శ్రీ సీతారామాబ్యాం నమః

ఓం శ్రీ సర్వభూదేవతాభ్యాం నమః,

ఓం శ్రీ గ్రామదేవతాబ్యాం నమః,

ఓం శ్రీ గృహదేవతాబ్యాం నమః,

ఆదిత్యా ది నవగ్రహదేవతాబ్యాం నమః

ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ

గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః

ఓం సర్వేభ్యో మహాజనేభ్యో నమః

అయం ముహుర్తస్సు ర్త సుముహూర్తో అస్తు

**భూతోచ్చాటనము:**

ఉత్తిష్టంతు భూతపిశాచాః ఏతే భూమి భారకాః

ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే

***అథః ప్రాణాయామః***

ఓం భూః, ఓం భువః , ఓం సువః, ఓం మహః ఓం జనః, ఓం తపః , ఓగ్ం సత్యం, ఓం తత్సవితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి, ధీయోయనః ప్రచోదయాత్

ఓం ఆపో జ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం

**సంకల్పము:**

ఓం మమోపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వరముద్దిస్య,శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే, శోభన ముహూర్తే, శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్ధే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే,కలియుగే,ప్రథమపాదే జంబూద్వీపే,భరతవర్షే, భరతఖండే, మేరోర్దక్షిణదిగ్భాగే, కృష్ణా-గోదావర్యోర్మధ్యదేశే (మీరు ఉన్న ఊరికి ఉత్తర దక్షిణములలో ఉన్న నదుల పేర్లు చెప్పండి) అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన

.......... నామ సంవత్సరే, ......ఆయనే, ...... ఋతౌ, ...... మాసే ......పక్షే, ...... తిథౌ, ...... వాసరే, ...... నక్షత్రే, ......యోగే, ......కరణే. ఏవం గుణ విశేషణ విశిష్టాయాం, శుభతిథౌ,శ్రీమాన్ ......గోత్రస్య ...... నామధేయస్య, ధర్మపత్నీ సమేతస్య అస్మాకం సహకుటుంబానాం క్షేమ స్థైర్య ధైర్య విజయ ఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం , ధర్మ అర్థ కామ మోక్ష ఐశ్వర్య పంచవిధ ఫల పురుషార్థ సిధ్యర్థం, పుత్ర పౌత్రాది వృద్యర్థం నానావిధ సౌభాగ్య సిద్యర్థం మనోవాంచా ఫల సిద్యర్థం భక్తి జ్ఞాన వైరాగ్య యోగ ప్రాప్త్యర్థం చారాచార ప్రాణి కోటీనామ్ క్షేమ సిద్యర్థం ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం, సర్వాపదా నివారణార్థం, సకల కార్యవిఘ్న నివారణార్థం, శ్రీ కేదారేశ్వర దేవతాముద్ధిశ్చ శ్రీ కేదారేశ్వర ప్రీత్యర్థం ఆవాహతేభ్యో,సర్వేభ్యో, దేవేభ్యః సంభవద్భిః ద్రవ్యైః సంభవద్భిః పదార్థైః సంభవద్భిః ఉపచారైః సంభవితా నియమేన, యావచ్ఛక్తి ధ్యాన ఆవాహనాది శ్రీ కేదారేశ్వర షోడశోపచార పూజాం కరిష్యే. కలశ పూజ:

**కలశ పూజ:**

తదంగ కలశ పూజాం కరిష్యే...

కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః

మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృ గణాస్మృతాః

కుక్షౌతు సాగరాస్సర్వే సప్త ద్వీపా వసుంధరా

ఋగ్వేదోధ యజుర్వేదో స్సామవేదో హ్యాధర్వణః

అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ

నర్మదా సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు

ఆయాంతు శ్రీ మహా గణాధిపతి పూజార్థం దురితక్షయ కారకాః

పూజాద్రవ్యాణి దేవం ఆత్మానం సంప్రోక్ష్య.

వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ

అవిఘ్నం కురుమే దేవ సర్వ కార్యేషు సర్వదా షోడశోపచార పూజ:

**షోడశోపచార పూజ:**

ఓం శ్రీమహాగణపతయే నమః :- ధ్యాయామి - ధ్యానం సమర్పయామి.

ఓం శ్రీమహాగణపతయే నమః :- ఆవాహయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- రత్న సింహాసనం సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- పాదయోః పాద్యం సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- హస్తయోః అర్ఘ్యం సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- ముఖే ఆచమనీయం సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- మధుపర్కం సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- స్నానం సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- శుద్ధోదక స్నానం సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- వస్త్ర యుగ్మం సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- ముఖ ధారణార్థం తిలకం సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- యజ్ఞోపవీతం సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- శ్రీ గంధాం ధారయామి సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- సర్వాభరణాన్ సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- సమస్త పరిమళ పత్ర పుష్పాణి సమర్పయామి

ఓం సుముఖాయ నమః,

ఓం ఏకదంతాయ నమః,

ఓం కపిలాయ నమః,

ఓం గజకర్ణాయ నమః,

ఓం లంబోదరాయ నమః,

ఓం వికటాయ నమః,

ఓం విఘ్నరాజాయ నమః,

ఓం ధూమకేతవే నమః,

ఓం గణాధ్యక్షాయ నమః,

ఓం ఫాలచంద్రాయ నమః,

ఓం గజాననాయ నమః

ఓం వక్రతుండాయ నమః,

ఓం శూర్పకర్ణాయ నమః,

ఓం హేరంభాయ నమః,

ఓం స్కందపూర్వజాయ నమః,

ఓం గణాధిపతయే నమః.

షోడశ నామ పూజా సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- ధూపమాఘ్రాపయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- దీపం దర్శయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- నైవేద్యం సమర్పయామి

ఓం భూర్భువస్సువః తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

సత్యం త్వర్తేన పరిషం చామి

అమృతమస్తు  అమృతోపస్తర ణమసి

ఓం ప్రాణాయ స్వాహా-- ఓం అపానాయ స్వాహా -- ఓం వ్యానాయ స్వాహా -- ఓం ఉదానాయ స్వాహా -- ఓం సమానాయ స్వాహా --ఓం పరబ్రహ్మణే నమః

ఓం శ్రీమహాగణపతయే నమః :- తాంబూలం సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- కర్పూర ఆనంద నీరాజనం సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- మంత్ర పుష్పం సమర్పయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- నమస్కారం సమర్పయామి

శ్లో యానికానిచ పాపాని జన్మాంతర క్రుతానిచా

తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణం పదే పదే

పాపోఽహం పాప కర్మాహం పాపాత్మా పాప సంభవ

త్రాహి మాం నరకాత్ ఘోరాత్ శరణాగత

అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం

తస్మాత్ కారుణ్య భావేన రక్ష రక్ష గణాధిప

ఓం శ్రీమహాగణపతయే నమః :- గీతం శ్రావయామి, నృత్యం దర్శయామి, ఆందోళిక నారోహమావహయామి, అశ్వా నారోహమావహయామి,



www.paripurnananda.com

గజనారోహమావాహయామి

ఓం శ్రీమహాగణపతయే నమః :- సమస్త శక్త్యోపచారాన్, రాజ్యోపచారాన్, భక్త్యోపచారాన్, దేవ్యోపచారాన్ సమర్పయామి.

అనయా, యథా శక్తి, మయా కృత ధ్యానావాహనాది షోడశోపచార పూజాయచ

శ్రీ విఘ్నేశ్వర దేవతా సుప్రసన్నా, సుప్రీతా వరదో భవతు.

ఓం శ్రీమహాగణపతయే నమః :-

కాయేన వాచా మనసేంద్రియై ర్వాబుద్ధ్యాత్మనావా ప్రకృతేః స్వభావాత్ కరోమి యద్యత్ సకలం పరస్మై నారయణాయేతి సమర్పయామి

**అర్పణం:**

యస్య స్మృత్యాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు:

న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతం

మంత్ర హీనం క్రియాహీనం భక్తిహీనం జనార్ధన,

యత్పూజితం మాయాదేవ పరిపూర్ణం తదస్తుతే,

అనయా ధ్యానమావాహనాది షోడశోపచార పూజాయాచ భగవాన్సర్వాత్మక శ్రీ గణపతి దేవతా సుప్రీతో వరదో భవతు.

శ్రీ వినాయక ప్రసాదం శిరసా గృహ్ణామి.

**ఉద్వాసన:**

'ఓం యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః తాని ధర్మాణి, ప్రధమాన్యాసన్

తేహ నాకం మహిమానస్ప చంతే యత్ర పూర్వే సాధ్యా స్సంతి దేవాః

**షోడశోపచారాలు**

**ప్రాణప్రతిష్ఠపన మంత్రము అసునీతే పునరాస్మసుచక్షుఃపునః ప్రాణమిహనో దేహిభోగం**

**జ్యోకపశ్యేమ సూర్యముచ్చరంత మనమతే మృడయానః స్వస్తి**

**అమృతంవైప్రాణాః అమృతమాపః ప్రాణానేవ యధాస్థానముపహ్వాయతే**

**ఆవాహితో భవ, స్థాపితోభవ, సుప్రసన్నో భవ, అవకుంఠితోభవ ప్రసీద ప్రసీద ప్రీతిగృహాణ యత్కించిత్ నివేదితం మయా//**

**తదంగ ధ్యానావాహనాది షోడశోపచారపూజాంకరిష్యే //**

**ధ్యానం**

శూలం ఢమరుకంచైవ - దదానం హస్త యుగ్మకే

కేదారదేవ మీశానం ధ్యాయేత్ త్రిపుర ఘాతినమ్,

శ్రీ కేదారేశ్వరాయ నమః ధ్యాయామి

**ఆవాహనం**

కైలాస శిఖరే రమ్యే పార్వత్యా స్సహితప్రభో

ఆగచ్ఛ దేవదేవేశ మద్భక్త్యా చంద్రశేఖర

శ్రీ కేదారేశ్వరాయ నమః ఆవాహయామి

**ఆసనం**

సురాసుర శిరోరత్న - ప్రదీపిత పదాంబుజ

కేదారదేవ మద్దత్త మాసనం ప్రతిగుహ్యతామ్

శ్రీ కేదారేశ్వరాయ నమః ఆసనం సమర్పయామి

**పాద్యం**

గంగాధర నమస్తేస్తు - త్రిలోచన వృషభద్వజ

మౌక్తికాసన సంస్థాయ - కేదారాయ నమోనమః

శ్రీ కేదారేశ్వరాయ నమః పాద్యం సమర్పయామి

**అర్ఘ్యం**

అర్ఘ్యం గృహాణ భగవన్ - భక్త్యాదత్తం మహేశ్వర

ప్రయచ్ఛమే మనస్తుభ్యం - భక్తానా మిష్టదాయకం

శ్రీ కేదారేశ్వరాయ నమః ఆర్ఘ్యం సమర్పయామి

**ఆచమనీయం**

మునిభిర్నా రథప్రఖ్యైర్నిత్య మాఖ్యాత వైభవః

కేదారదేవ భగవాన్ గృహాణా చమనం విభో

శ్రీ కేదారేశ్వరాయ నమః ఆచమనీయం సమర్పయామి

**పంచామృత స్నానం**

స్నానం పంచామృతైర్దేవ శుద్ధ శుద్ధోద కైరపి

గృహాణగౌరీరమణత్వద్భక్తేన మయార్పితం

శ్రీ కేదారేశ్వరాయ నమః పంచామృతస్నానం సమర్పయామి

**స్నానం**

నదీజల సమాయుక్తం మయాదత్త మనుత్తమం

స్నానం స్వీకురుదేవేశ - సదాశివ నమోస్తుతే

శ్రీ కేదారేశ్వరాయ నమః స్నానం సమర్పయామి

**వస్త్రం**

వస్త్ర యుగ్మం సదాశుభ్రం - మనోహర మిదం శుభం

దదామి దేవదేవేశ భక్త్యేదం ప్రతిగృహ్యతాం

శ్రీ కేదారేశ్వరాయ నమః వస్త్రయుగ్మం సమర్పయామి

**యజ్ఞోపవీతం**

స్వర్ణ యాజ్ఞోపవీతం కాంచనం చోత్తరీయకం

రుద్రాక్షమాలయా యుక్తం - దదామి స్వీకురు ప్రభో

శ్రీ కేదారేశ్వరాయ నమః యజ్ఞోపవీతం సమర్పయామి

**గంధం**

సమస్త గ్రంధద్రవ్యాణాం - దేవత్వమసి జన్మభూః

భక్త్యాసమర్పితం ప్రీత్యా - మయాగంధాది గృహ్యతామ్

శ్రీ కేదారేశ్వరాయ నమః గంధాన్ ధారయామి

**అక్షతలు**

అక్షతో సి స్వభావేన - భక్తానామక్షయం పదం

దదాసినాథ మద్ధత్తైరక్షత్తైః సీస్వియతాం భవాన్

శ్రీ కేదారేశ్వరాయ నమః అక్షతాన్ సమర్పయామి

**పుష్పం**

కల్పవృక్ష ప్రసూవైస్వం పూర్వై రభ్యర్చిత సురైః

కుంకుమైః పార్థివై రేభిరిదానీమర్చతాం మయా

శ్రీ కేదారేశ్వరాయ నమః పుష్పాణి పూజయామి

తతః ఇంద్రాది లోకపాలక

పూజాం కుర్యాత్ శివస్య దక్షిణేభాగే {కుడివైపు} బ్రాహ్మణేనమః ఉత్తరభాగే {ఎడమవైపు} విష్ణవేనమః మధ్యే కేదారేశ్వరాయ నమః

**అథాంగ పూజ**

మహేశ్వరాయ నమః - పాదౌ పూజయామి,

ఈశ్వరాయ నమః - జంఘే పూజయామి,

కామరూపాయ నమః - జానునీ పూజయామి,

హరాయ నమః - ఊరూ పూజయామి,

త్రిపురాంతకాయ నమః - గుహ్యం పూజయామి,

భవాయ నమః - కటిం పూజయామి,

గంగాధరయ నమః - నాభిం పూజయామి,

మహాదేవాయ నమః - ఉదరం పూజయామి,

పశుపతయే నమః - హృదయం పూజయామి,

పినాకినే నమః - హస్తాన్ పూజయామి,

శివాయ నమః - భుజౌ పూజయమి,

శితికంఠాయ నమః - కంఠం పూజయామి,

విరూపాక్షాయ నమః - ముఖం పూజయామి,



www.paripurnananda.com

త్రినేత్రాయ నమః - నేత్రాణి పూజయామి,

రుద్రాయ నమః - లలాటం పూజయామి,

శర్వాయ నమః - శిరః పూజయామి,

చంద్రమౌళయే నమః - మౌళిం పూజయామి,

పశుపతయే నమః - సర్వాణ్యాంగాని పూజయామి

**అష్టోత్తర శతనామ పూజ**

- ఓం శివాయ నమః
- ఓం మహేశ్వరాయ నమః
- ఓం శంభవే నమః
- ఓం శశిరేఖాయ నమః
- ఓం పినాకినే నమః
- ఓం వాసుదేవాయ నమః
- ఓం విరూపాక్షాయ నమః
- ఓం నీలలోహితాయ నమః
- ఓం శూలపాణయే నమః
- ఓం విష్ణువల్లభాయ నమః
- ఓం అంబికానధాయ నమః
- ఓం భక్తవత్సలాయ నమః
- ఓం శర్వాయ నమః
- ఓం శితికంఠాయ నమః
- ఓం ఉగ్రాయ నమః
- ఓం కామారయే నమః
- ఓం గంగాధరాయ నమః
- ఓం కాలకాలయ నమః



www.paripurnananda.com

- ఓం భీమాయ నమః
- ఓం మృగపాణయే నమః
- ఓం కైలాసవాసినే నమః
- ఓం కఠోరాయ నమః
- ఓం వృశాంకాయ నమః
- ఓం భష్మోద్ధూళిత విగ్రహాయ నమః
- ఓం సర్వమయాయ నమః
- ఓం అశ్వనీరాయ నమః
- ఓం పరమాత్మనే నమః
- ఓం హవిషే నమః
- ఓం సోమాయ నమః
- ఓం సదాశివాయ నమః
- ఓం వీరభద్రాయ నమః
- ఓం కపర్ధినే నమః
- ఓం శంకరాయ నమః
- ఓం ఖట్వాంగినే నమః
- ఓం శిపివిష్టాయ నమః
- ఓం శ్రీకంఠాయ నమః
- ఓం భవాయ నమః
- ఓం త్రిలోకేశాయ నమః
- ఓం శివాప్రియాయ నమః
- ఓం కపాలినే నమః
- ఓం అంధకాసురసూదనాయ నమః
- ఓం లలాటక్షాయ నమః

- ఓం కృపానిధయే నమః
- ఓం పరశుహస్తాయ నమః
- ఓం జటాధరాయ నమః
- ఓం కవచినే నమః
- ఓం త్రిపురాంతకాయ నమః
- ఓం వృషభారుఢాయ నమః
- ఓం సోమప్రియాయ నమః
- ఓం త్రయిమూర్తయే నమః
- ఓం సర్వజ్ఞాయ నమః
- ఓం సోమసూర్యాగ్నిలోచనాయ నమః
- ఓం యజ్ఞమయాయ నమః
- ఓం పంచ్వక్త్రాయ నమః
- ఓం విశ్వేశ్వరాయ నమః
- ఓం గణనాధయ నమః
- ఓం పజాపతయే నమః
- ఓం దుర్ధర్షాయ నమః
- ఓం గిరీశాయ నమః
- ఓం భుజంగభూషణాయ నమః
- ఓం గిరిధన్వినే నమః
- ఓం కృత్తివాసనే నమః
- ఓం భగవతే నమః
- ఓం మృత్యుంజయాయ నమః
- ఓం జగద్వ్యాప్యపినే నమః
- ఓం వ్యోమకేశాయ నమః

- ఓం చారువిక్రమాయ నమః
- ఓం భూతపతయే నమః
- ఓం అహిర్బుధ్న్యాయ నమః
- ఓం అష్టమూర్తయే నమః
- ఓం సాత్వికాయ నమః
- ఓం శాశ్వతాయ నమః
- ఓం అజాయ నమః
- ఓం మృణాయ నమః
- ఓం దేవాయ నమః
- ఓం అవ్యయాయ నమః
- ఓం పూషదంతభిదే నమః
- ఓం దక్షాధ్వరహరాయ నమః
- ఓం భగనేత్రవిదే నమః
- ఓం సహస్రాక్షాయ నమః
- ఓం అపవర్గప్రదాయ నమః
- ఓం తారకాయ నమః
- ఓం హిరణ్యరేత సే నమః
- ఓం ఆనఘాయ నమః
- ఓం భర్గాయ నమః
- ఓం గిరిప్రియాయ నమః
- ఓం పురారాతయే నమః
- ఓం ప్రమధధిపాయ నమః
- ఓం సూక్ష్మతనవే నమః
- ఓం జగద్గురువే నమః

- ఓం మహాసేన జనకాయ నమః
- ఓం రుద్రాయ నమః
- ఓం స్థాణవే నమః
- ఓం దిగంబరాయ నమః
- ఓం అనేకాత్మనే నమః
- ఓం శుద్ధవిగ్రహాయ నమః
- ఓం ఖండపరశువే నమః
- ఓం పాశవిమోచకాయ నమః
- ఓం పశుపతయే నమః
- ఓం మహాదేవాయ నమః
- ఓం అవ్యగ్రాయ నమః
- ఓం హరాయ నమః
- ఓం సహస్రపాదే నమః
- ఓం అనంతాయ నమః
- ఓం పరమేశ్వరాయ నమః
- శ్రీ కేదారేశ్వర స్వామినే నమః

**అధసూత్ర గ్రంధిపూజ**

1. ఓం శివాయ నమః ప్రథమ గ్రంథిం పూజయామి
2. ఓం శాంతాయ నమః ద్వితీయ గ్రంథిం పూజయామి
3. ఓం మహాదేవాయ నమః తృతీయ గ్రంథిం పూజయామి
4. ఓం వృషభద్వజాయ నమః చతుర్థ గ్రంథిం పూజయామి
5. ఓం గౌరీశాయ నమః పంచమ గ్రంథిం పూజయామి
6. ఓం రుద్రాయ నమః షష్ఠ గ్రంథిం పూజయామి
7. ఓం పశుపతయే నమః సప్తమ గ్రంథిం పూజయామి



www.paripurnananda.com

8. ఓం భీమాయ నమః అష్టమ గ్రంథిం పూజయామి
9. ఓం త్రయంబకాయ నమః నవమ గ్రంథిం పూజయామి
10. ఓం నీలలోహితాయ నమః దశమ గ్రంథిం పూజయామి
11. ఓం హరాయ నమః ఏకాదశ గ్రంథిం పూజయామి
12. ఓం స్మరహరాయ నమః ద్వాదశ గ్రంథిం పూజయామి
13. ఓం భర్గాయ నమః త్రయోదశ గ్రంథిం పూజయామి
14. ఓం శంభవే నమః చతుర్దశ గ్రంథిం పూజయామి
15. ఓం శర్వాయ నమః పంచదశ గ్రంథిం పూజయామి
16. ఓం సదాశివాయ నమః షోఢశ గ్రంథిం పూజయామి
17. ఓం ఈశ్వరాయ నమః సప్తదశ గ్రంథిం పూజయామి
18. ఓం ఉగ్రాయ నమః అష్టాదశ గ్రంథిం పూజయామి
19. ఓం శ్రీకంఠాయ నమః ఏకోన వింశతి గ్రంథిం పూజయామి
20. ఓం నీలకంఠాయ నమః వింశతి గ్రంథిం పూజయామి
21. ఓం మృత్యుంజయాయ నమః ఏకవింశతి గ్రంథిం పూజయామి

**ధూపం:**

దశాంగం ధూపముఖ్యంచ హ్యంగార వినివేశితం

ధూపం సుగంధై రుత్పన్నం త్వాంప్రీణయతుశంఖర

శ్రీ కేదారేశ్వరాయనమః ధూపమాఘ్రాపయామి

**దీపం:**

యోగీనాం హృదయే ష్వేవ జ్ఞానదీపాంకురోహ్యపి

బాహ్యదీపో మయాదత్తో గృహ్యతాం భక్త గౌరవాత్

శ్రీకేదారేశ్వరాయనమః దీపం సమర్పయామి

**నైవేద్యం:**

త్రైలోక్యమసి నైవేద్యం తత్తే తృప్తిస్తథాబహిః

నైవేద్యం భక్తవాత్వల్యాద్గృహ్యతాం త్ర్యంబకత్వయా

శ్రీ కేదారేశ్వరాయనమః మహానైవేద్యం సమర్పయామి

**తాంబూలం:**

నిత్యానంద స్వరూపస్త్వం మోగిహృత్కమలేస్థితః

గౌరీశభక్త్యామద్దత్తం - తాంబూలం ప్రతిగృహ్యతామ్

శ్రీకేదారేశ్వరాయనమః తాంబూలం సమర్పయామి

**అర్ఘ్యం:**

అర్ఘ్యం గృహాణ్ భగవాన్ భక్త్యాదత్త మహేశ్వర

ప్రయచ్ఛ మే మనస్తుభ్యం భక్త్యాన మిష్టదాయక

శ్రీకేదారేశ్వరాయనమః అర్ఘ్యం సమర్పయామి

**నీరాజనం:**

దేవేశ చంద్ర సంకాశం జ్యోతి సూర్యమివోదితం

భక్త్యాదాస్యామి కర్పూర నీరాజన మిదం శివః

శ్రీకేదారేశ్వరాయనమః కర్పూర నీరాజన దర్శయామి

**మంత్రపుష్పం:**

ఓం తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్

నమో హిరణ్యబాహవే హిరణ్య వర్ణాయ హిరణ్య రూపాయ హిరణ్య పతయే

శ్రీ కేదారేశ్వరాయనమః వేదోక్త సువర్ణ దివ్య మంత్రపుష్పం సమర్పయామి



www.paripurnananda.com

**ప్రదక్షిణం:**

భూతేన భువనాదీశ సర్వదేవాది పూజిత

ప్రదక్షిణం కరోమిత్యాం వ్రతం మే సఫలం కురు

శ్రీ కేదారేశ్వరాయనమః ప్రదక్షిణం సమర్పయామి

**నమస్కారం:**

హరశంభో మహాదేవ విశ్వేశామరవల్లభ

శివశంకర సర్వాత్మా నీలకంఠ నమోస్తుతే

శ్రీకేదారేశ్వరాయనమః నమస్కారాన్ సమర్పయామి

**విశేషోపచారాలు:**

ఛత్రమాచ్ఛాదయామి, చామరేణ విజయామి, నృత్యం దర్శయామి, గీతం శ్రావయామి, ఆందోళికం నారోహయామి,

సమస్తరాజోపచార,దేవోపచార,శక్త్యుపచార,భక్త్యుపచార,పూజాం సమర్పయామి

**క్షమాప్రార్థన :-**

యస్య స్మృత్యాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు

న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందే మహేశ్వరం

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం మహేశ్వర

యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తు తే

అనయా ధ్యానావహనాది (సద్యోజాత విధినా)

షోడశోపచార పూజయా భగవాన్ సర్వాత్మకః

శ్రీ కేదారేశ్వర స్వామి సుప్రీతః సుప్రసన్నో వరదో భవతు

ఏతత్ఫలం పరమేశ్వరార్పణమస్తు

**ఆశీర్వచనము** :-

స్వస్తి మన్త్రార్ధస్స ఫలాస్సంత్విత్వితి శ్రమంతో మహాంతోను గృహంతు

వేదోక్తం పరిపూర్ణ భూయాస్తామితి భవంతో మహాంతును గృష్ణాంతు

శ్రీ కేదారేశ్వర ప్రసాద శిద్ధిరస్తు

వ్యాపారేన అఖండ శ్రీ లక్ష్మీ ప్రసాద సిద్ధిరస్తు సమస్త సన్మంగళాని భవంతు

సత్యాస్సంతు యజమానస్య కామాః

శ్రీ కేదారేశ్వర ప్రసాదం శిరసా గృష్ణామి

**తీర్ధం** :-

అకాలమృత్యుహరణం సర్వవ్యాధి నివారణం

సమస్తపాపక్షయకరం శివపాదోదకం పావనం శుభం

**స్వస్తి మంత్రం**:-

స్వస్తిః ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయేన మార్గేణ మహీం మహీశాః ।

గోబ్రాహ్మణేభ్య-శ్శుభమస్తు నిత్యం లోకా-స్సమస్తా-స్సుఖినో భవంతు ॥

భవంతో భృవంతు  శుభం భూయాత్...

**శాంతి మంత్రం**:-

అసతోమాసద్గమయా। తమసోమాజ్యో తిర్గమర్గ యా।

మృత్యోర్మా అమృతంగమయా।। ఓం శాంతిః శాంతిః శాంతిః

(పూజా తోరము తీసుకొనునపుడు పఠించు మంత్రం)

అభీష్టసిద్ధిం కురమే శివావ్యయ మహేశ్వర !

భక్తానాం మిష్టదానార్ధం మూర్తీకృతకళేభరః

(తోరము కట్టుకొనుటకు పఠించు మంత్రం)

కేదారదేవదేవేశ భగవన్నంభికా పతే!

ఏకవింశద్ధినే తస్మిన్ సూత్రం గృహ్ణామ్యహం ప్రభో!!

(వాయనమిచ్చునపుడు పఠించునది)

ఆయుశ్చ విద్యాం చ తథా సిఖంచ సౌభాగ్యవృద్ధిం కుర దేవ దేవ

సంసార ఘోరంబు నిధౌ నిమగ్నం మాంరక్ష కేదార నమో నమస్తే

కేదారం ప్రతి గృహ్ణాతు కేదారో వైదరాతి చ

కేదారస్తారకో భాభ్యాం కేదారాయ నమో నమః

ప్రతిమాదాన మంత్రం:

కేదార ప్రతిమాం యస్మాద్రాజ్యం సౌభాగ్యవర్ధినీ

తస్మాదస్యాః ప్రదనేన మమాస్తు శ్రీ రచంచలా!!

శ్రీ కేదారేశ్వర స్వామినే నమః సుప్రీతః సుప్రసన్నో వరదోభవతు

మమ ఇష్టకామ్యార్థ సిద్ధిరస్తు

పూజా విధానము సంపూర్ణము

శ్రీ కేదారేశ్వర వ్రత కథ

పరమేశ్వరుని అర్ధాంగి పార్వతి తన పతి శరీరంలో అర్ధభాగం పొందు నిమిత్తము చేసిన వ్రతమగు కేదారేశ్వరుని వ్రతమును గూర్చి చెబుతాను, శ్రద్ధతో వినవలసిందని సూతుడు శౌనకాది మునులకు చెప్పెను.

శివుడు పార్వతీ సమేతుడై కైలాసమున నిండు సభయందు కూర్చుని యుండెను. సిద్ధ - సాధ్య - కింపురుష - యక్ష - గంధర్వులు శివుని సేవించుచుండిరి. దేవముని గణములు శివుని స్తుతించు చుండిరి. ఋషులు - మునులు - అగ్ని - వాయువు - వరుణుడు - సూర్యచంద్రులు - తారలు - గ్రహాలు - ప్రమదగణాలు - కుమారస్వామి - వినాయకుడు - వీరభద్రుడు - నందీశ్వరుడు సభయందు ఉపవిష్ణులై ఉన్నారు. నారద తుంబురాదులు శివలీలను గానం చేస్తున్నారు. రసాల - సాల - తమలా - వకుళ - నరికేళ - చందన - పనస - జంభూ

వృక్షములతోను చంపక - పున్నాగ - పారిజాతాది పుష్పాదులతోను మణిమయ మకుట కాంతులతో చెలువొందు నదీ నదపరతములతోను చతుర్దశ భువనాలు పులకిస్తున్నాయి.

అట్టి ఆనంద కోలాహలములలో భృంగురిటి అనబడు శివభక్త శ్రేష్ఠుడు ఆనంద పులకితుడై నాట్యమాడసాగెను. అతడు వినోద సంభరితములగు నాట్యగతులతో సభాసదులను, శివుడ్ని మెప్పించుచుండెను. శివుడాతనిని అభినందించి అంకతలమున గల పార్వతిని వీడి సింహాసనము నుండి లేచి భృంగురిటిని తన అమృత హస్తంతో తట్టి ఆశీర్వదించాడు. అదే అదనునందు భృంగి మొదలుగాగల వందిమాగాదులు శివునకు ప్రదక్షిణం చేసి నమస్కరించారు. ఇది గమనించిన పార్వతీ భర్తను చేరి నాథా ! నన్ను విడిచి మీకు మాత్రమే వీరెలా నమస్కరించిరి. ఆటపాటలతో మిమ్మి మెప్పించి మీ నుండి నన్ను వేరు పరచి ఇట్లేల చేసితిరని ప్రశ్నించెను. అంత సదాశివుడు సతీమణి పార్వతిని సందిటకు తీసుకొని దేవీ ! పరమార్థ విదులగు యోగులు నీ వలన ప్రయోజనం కలుగచేయబడవని నిన్నిట్లు ఉపేక్షించి నాకు మాత్రమే నమస్కరించారని జవాబిచ్చాడు. సాక్షాత్ పరమేశ్వరుని ఇల్లాలినై యుండి యాదండ ప్రణామములకు నోచుకొని అయోగ్యురాలనని కోపగించి ఈశ్వరునితో సమానమగు యోగ్యతను ఆర్జించుకొనుటకై తపస్సునొనర్చుటకై నిశ్చయించుకొన్నది. కైలాసమును వదలి శరభ శార్దూల గజములు గల నాగ గరుడ చక్రవాక పక్షసముదాయంతో నానావిధ ఫలపుష్ప తరులతాదులతో కూడుకొనిన్న సస్యశ్యామలమైనట్టి గౌతమాశ్రమానికి వచ్చింది.

ఆశ్రమవాసులామెను చూచి అతిథి మర్యాదలోనర్చి తల్లీ నీవెవ్వరవు ఎవరిదానవు ఎచటనుండి వచ్చితివి నీరాకకు గల అగత్యమేమిటని పార్వతిని ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు పార్వాతి మిక్కిలి ఆనందించినదై యజ్ఞయాగాది క్రతువులచే పునీతమై గౌతమముని ఆశ్రమమున నియమ నిష్ఠాగరిష్ఠులై అలరారు పుణ్యపురుషులారా పవిత్రాంగనలారా నేను హిమవంతుని పుత్రికను సాక్షాత్ పరమేశ్వరుని ఇల్లాలిని. శివుని సతిగా నా నాథునితో సమానమగు యోగ్యతను పొందగోరి తపస్సొనర్చ సంకల్పించుకొన్నాను. ఇందు నిమిత్తమై మీ ఆశ్రమానికి వచ్చినదానను అన్నది పార్వతి. మహర్షులారా ! జగత్కళ్యాణాభిలాషులారా! నేను ఆశించిన ఫలమును పొంది శివుని అర్ధాంగినై తరించుటకు తగిన వ్రతమును నాకు ఉపదేశించుడని పార్వతి వారిని కోరుకున్నది.

అందుకు గౌతముడు పార్వతీ ఈప్సితార్థదాయకమగు ఉత్తమ వ్రతమొకటున్నది. అది కేదారేశ్వర వ్రతము. నీవా వ్రతమును ఆచరించి మనోభీష్ట సిద్ధిని పొందవలసిందన్నాడు గౌతముడు. వ్రతవిధానమును వివరించమని పార్వతి గౌతముడ్ని కోరింది. జగజ్జననీ ఈ వ్రతాన్ని ఆశ్వీజ మాసంలో శుక్ల పక్షంలో అష్టమియందు ఆచరించాలి. ఆ రోజున శుచిగా స్నానాదులు ఆచరించి నిర్మలమైన మనస్సుతో మంగళకరములగు ఏకవింశతి దారముతో చేతికి తోరముని ధరించి షోడశోపచార విధులతో పూజను నిర్వహించి ఆ రోజున

ఉపవాసముండవలెను. మర్నాడు విప్రులకు భోజనం పెట్టి ఆ తరువాత ఆహారమును తీసుకోవలెను. ఇలా వ్రతమును ఆరంభించిన నాటినుండి అమావాస్య వరకు పూజాక్రమముతో కేదారేశ్వరుని ఆరాధించవలెను., ధాన్యరాశిని పోసి అందు పూర్ణకుంభము నుంచి ఇరువది యొక్క పర్యాయములు సూత్రమును చుట్టి పట్టువస్త్రముతో దానిని కప్పియుంచి నవరత్నములు గాని సువర్ణమును గాని ఉంచి గంధ పుష్పాక్షలతో పూజించాలి. దేవీ ఇరవై ఒక్కమంది బ్రాహ్మణులను రప్పించి వారి పాదములను కడిగి కూర్చుండబెట్టి యథావిధిగా ధూప దీప గంధ పుష్పాక్షతలతో పూజించి భక్ష్య - భోజ్య, నైవేద్యాదులు కదళీఫలాలు పనసలు ఆరగింపచేసి తాంబూల దక్షిణలిచ్చి వారలను తృప్తి పరచవలెను. ఈ తీరున వ్రతమాచరించిన వారిని శివుడు అనుగ్రహించి మనోభీష్టసిద్ధిని కలుగచేయునని గౌతముడు పార్వతికి వివరించాడు.

గౌతమ మహర్షి చెప్పిన విధి విధానములను అనుసరించి పార్వతి కేదారేశ్వర వ్రతాన్ని నిష్ఠగా భక్తితో చేసింది. పరమేశ్వరుడు సంతుష్టాంతరంగుడై ఆమె అభీష్టానుసారం తనమేనులో సగభాగము పార్వతికి అనుగ్రహించెను. అంత జగదాంబ సంతుష్టాంగ తరంగయై భర్తతో నిజనివాసము కైలాసమున కోరెను.

కొంతకాలమునకు శివభక్త పరాయుణడగు చిత్రాంగదుడను గంధర్వుడు నందికేశ్వరుని వలన కేదారేశ్వర వ్రతమును దాని మహత్తును విన్నవాడై మనుష్యలోకమునకు దానిని వెల్లడిచేయగోరి దివినుండి భువికేతించి ఉజ్జయినీ నగరంలో ప్రవేశించి ఆ నగరాన్ని పరిపాలిస్తున్న రాజు వజ్రదంతునకు కేదారవ్రత విధానాన్ని వివరించాడు. వజ్రదంతు ఆ వ్రతమును ఆచరించి శివానుగ్రహముతో సార్వభౌముడయ్యాడు.

ఆతదనంతరం ఉజ్జయినీ నగరంలో గల వైశ్యునకు పుణ్యవతి, భాగ్యవతి యను ఇరువురు కుమార్తెలు గలరు. వారు ఒకనాడు తండ్రిని చేరి జనకా మాకు కేదార వ్రతము చేయుటకు అనుజ్ఞనిమ్మని అడిగారు. అందుకాతడు బిడ్డలారా ! నేను దరిద్రుడను. సామాగ్రులను సమకూర్చగల పాటివాడను కాను. మీరా ఆలోచనను మానుకోండని పలికెను. అందుకా వైశ్యపుత్రికలు నీ ఆజ్ఞయే మాకు ధనము అనుజ్ఞ నియ్యవలసినదని కోరుకున్నారు. వారిరువురు ఒక వటవృక్షం క్రింద కూర్చుని తోరము కట్టుకొని పూజను భక్తితో చేసుకున్నారు. మహేశ్వరుడు వారలకు పూజాసామాగ్రిని అనుగ్రహించాడు. వారు కల్పోక్తముగా వ్రతమాచరించారు. శివుడు సాక్షాత్కరించి వారికి ఐశ్వర్యములు, సుందర రూపములను ప్రసాదించి అంతర్థితుడయ్యాడు.

ఆ వైశ్య పుత్రికలకు యుక్తవయసు వచ్చింది. సౌందర్య సోయగం కలిగిన ఆ వైశ్య పుత్రికలో పెద్దామె పుణ్యవతిని ఉజ్జయినీ నగర మహారాజు, చిన్నామె భాగ్యవతిని చోళభూపాలుడు వివాహం చేసుకున్నారు. వారి తండ్రియగు వైశ్యుడు ధనధాన్య సమృద్ధితో రాజభోగములతో పుత్రులను పొంది సుఖంగా జీవిస్తున్నాడు. మరికొంత కాలానికి చిన్నకుమార్తె భాగ్యవతి ఐశ్వర్య మదోన్మతురాలై కేదార వ్రతాన్ని మరచిపోయింది. అందువల్ల ఈశ్వరానుగ్రహం

కోల్పోయింది. ఆమె భర్త ఆగ్రహానికి గురైంది, ఆమె భర్త ఆమెను, కుమారుడ్ని రాజ్యము నుండి వెడలగొట్టివేసాడు. ఆమె పడరాని పాట్లు పడుతూ ఒక బోయవాని ఇంట ఆశ్రయం పొందింది. ఒకనాడు ఆమె తన కుమారుడ్ని చేరబిలిచి నాయనా నీ పెద్దతల్లి ఉజ్జయినీపురం మహారాణి ఆమె వద్దకు వెళ్ళి మన దీనస్థితిని వివరించి ఆమెను సహాయమర్థించి తీసుకొని రావలసిందని చెప్పి పంపించింది. అతడు ఉజ్జయినీకి వెళ్ళి తమ దుస్థితిని వివరించాడు. ఆమె కొంత ధనమిచ్చి కుమారుడ్ని సాగనంపింది. అతడు తిరిగివస్తుండగా మార్గమధ్యమందు మహేశ్వరుడు చోరుని రూపంలో వానిని అడ్డగించి అతని వద్ద గల ధనాన్ని కొల్లగొట్టాడు. అతడు జరిగిన దానికి మిక్కిలి విచారించి మరల పెద్దతల్లి వద్దకు వెళ్ళి జరిగిన సంగతిని వివరించాడు. ఆమె మరలా కొంత ధనాన్నిచ్చి పంపింది. ఈ పర్యాయము కూడా మార్గమధ్యమందు చోరురూపుడైన శివుడా సొమ్మును తీసుకొనిపోయాడు. మరల అతడు పెద్దతల్లి వద్దకు బయలుదేరగా అంతర్వాహిని నుండి ఈశ్వరుడు ఓయి ! నీవు ఎన్నిసార్లు నీ పెద్దతల్లి నడిగి సొమ్ము తెచ్చుకున్నా నీ తల్లి కేదార వ్రతమును మానివేసిన కారణంగా ఆ సొమ్ము మీకు దక్కదని హెచ్చరించాడు. ఆ మాటలు విన్న అతడు తిన్నగా పెద్దతల్లి వద్దకు వెళ్ళి తాను విన్న మాటలను తెలియచెప్పాడు.

అప్పుడామే బాగా ఆలోచించి అతని చేత కేదారవ్రతం చేయించి డబ్బిచ్చి పంపింది. తల్లితో కేదార వ్రతం చేయవలసినదిగా చెప్పమన్నది. అతడా ప్రకారం తల్లి వద్దకు వెళ్ళి పెద్దతల్లి ఇచ్చిన సొమ్మును ఇచ్చి వ్రతం చేయవలసినదని పెద్దమ్మ చెప్పిన మాటలను చెప్పాడు. గుర్తు కలిగిన భాగ్యవతి భక్తితో కేదారవ్రతాన్ని చేసింది. ఆమె భర్త మందీ మార్బలముతో వచ్చి ఆమెను, కుమారుడ్ని రాజధానికి తీసుకొని వెళ్ళాడు. భాగ్యవతి ప్రతి సంవత్సరం కేదారవ్రతం చేస్తూ శివానుగ్రహం పొంది సుఖశాంతులతో సౌభాగ్య సంపదలతో జీవిస్తున్నది.

ఎవరు ఈ కేదారేశ్వర వ్రతమును నియమనిష్టలతో కల్పోక్తముగా చేయుదురో, ఎవరైనా ఈ కథ చదివిన, విన్న అట్టివారు ఎట్టి కష్టములు లేని వారై సుఖముగా జీవించి అంత్యమున శివసాన్నిధ్యము పొందుదురు.

శ్రీ కేదారేశ్వర వ్రతం సమాప్తం.

**అథాంగ పూజ**

మహేశ్వరాయ నమః - పాదౌ పూజయామి,

ఈశ్వరాయ నమః - జంఘే పూజయామి,

కామరూపాయ నమః - జానునీ పూజయామి,

హరాయ నమః - ఊరూ పూజయామి,

త్రిపురాంతకాయ నమః - గూహ్యం పూజయామి,

భవాయ నమః - కటిం పూజయామి,

గంగాధరయ నమః - నాభిం పూజయామి,

మహాదేవాయ నమః - ఉదరం పూజయామి,

పశుపతయే నమః - హృదయం పూజయామి,

పినాకినే నమః - హస్తాన్ పూజయామి,

శివాయ నమః - భుజౌ పూజయమి,

శితికంఠాయ నమః - కంఠం పూజయామి,

విరూపాక్షాయ నమః - ముఖం పూజయామి,

త్రినేత్రాయ నమః - నేత్రాణి పూజయామి,

రుద్రాయ నమః - లలాటం పూజయామి,

శర్వాయ నమః - శిరః పూజయామి,

చంద్రమౌళయే నమః - మౌళిం పూజయామి,

పశుపతయే నమః - సర్వాణ్యాంగాని పూజయామి

**అథసూత్ర గ్రంథిపూజ**

1. ఓం శివాయ నమః ప్రథమ గ్రంథిం పూజయామి
2. ఓం శాంతాయ నమః ద్వితీయ గ్రంథిం పూజయామి
3. ఓం మహాదేవాయ నమః తృతీయ గ్రంథిం పూజయామి
4. ఓం వృషభధ్వజాయ నమః చతుర్థ గ్రంథిం పూజయామి
5. ఓం గౌరీశాయ నమః పంచమ గ్రంథిం పూజయామి
6. ఓం రుద్రాయ నమః షష్ఠ గ్రంథిం పూజయామి
7. ఓం పశుపతయే నమః సప్తమ గ్రంథిం పూజయామి
8. ఓం భీమాయ నమః అష్టమ గ్రంథిం పూజయామి
9. ఓం త్రయంబకాయ నమః నవమ గ్రంథిం పూజయామి
10. ఓం నీలలోహితాయ నమః దశమ గ్రంథిం పూజయామి

11. ఓం హరాయ నమః ఏకాదశ గ్రంథిం పూజయామి
12. ఓం స్మరహరాయ నమః ద్వాదశ గ్రంథిం పూజయామి
13. ఓం భర్గాయ నమః త్రయోదశ గ్రంథిం పూజయామి
14. ఓం శంభవే నమః చతుర్దశ గ్రంథిం పూజయామి
15. ఓం శర్వాయ నమః పంచదశ గ్రంథిం పూజయామి
16. ఓం సదాశివాయ నమః షోడశ గ్రంథిం పూజయామి
17. ఓం ఈశ్వరాయ నమః సప్తదశ గ్రంథిం పూజయామి
18. ఓం ఉగ్రాయ నమః అష్టాదశ గ్రంథిం పూజయామి
19. ఓం శ్రీకంఠాయ నమః ఏకోన వింశతి గ్రంథిం పూజయామి
20. ఓం నీలకంఠాయ నమః వింశతి గ్రంథిం పూజయామి
21. ఓం మృత్యుంజయాయ నమః ఏకవింశతి గ్రంథిం పూజయామి

## శ్రీ కేదారేశ్వర వ్రత కథ

పరమేశ్వరుని అర్ధాంగి పార్వతి తన పతి శరీరంలో అర్ధభాగం పొందు నిమిత్తము చేసిన వ్రతమగు కేదారేశ్వరుని వ్రతమును గూర్చి చెబుతాను, శ్రద్ధగా వినవలసినదిగా సూతుడు శౌనకాది మునులకు చెప్పెను.

శివుడు పార్వతీ సమేతుడై కైలాసమున నిండు సభయందు కూర్చుని యుండెను. సిద్ధ - సాధ్య - కింపురుష - యక్ష - గంధర్వులు శివుని సేవించుచుండిరి. దేవముని గణములు శివుని స్తుతించుచుండిరి.

అట్టి ఆనంద కోలాహలములలో భృంగురిటి అనబడు శివభక్త శ్రేష్ఠుడు ఆనంద పులకితుడై తన యొక్క నాట్యగతులతో సభాసదులను, శివుడ్ని మెప్పించుచుండెను. శివుడు భృంగురిటిని అభినందించి ఆశీర్వదించాడు. అదే సమయమందు భృంగి మొదలుగా గల వందిమాగాదులు శివునకు ప్రదక్షిణం చేసి నమస్కరించారు. ఇది గమనించిన పార్వతీ భర్తను చేరి నాథా ! నన్ను విడిచి మీకు మాత్రమే వీరెలా నమస్కరించిరి అని ప్రశ్నించెను. అంత సదాశివుడు సతీమణి పార్వతిని సందిటకు తీసుకొని దేవీ ! పరమార్థ విదులగు యోగులు నీ వలన ప్రయోజనం కలుగచేయబడవని నిన్నిట్లు ఉపేక్షించి నాకు మాత్రమే నమస్కరించారని జవాబిచ్చాడు. సాక్షాత్ పరమేశ్వరుని ఇల్లాలినై యుండి యాదండ ప్రణామములకు నోచుకొని అయోగ్యురాలనని కోపగించి ఈశ్వరునితో సమానమగు

యోగ్యతను ఆర్జించుకొనుటకై తపస్సునొనర్చుటకై కైలాసమును వదలి సస్యశ్యామలమైనట్టి గౌతమాశ్రమానికి వచ్చింది.

ఆశ్రమవాసులామెను చూచి అతిథి మర్యాదలోనర్చి తల్లీ నీవెవ్వరవు ఎవరిదానవు ఎచటనుండి వచ్చితివి నీరాకకు గల అగత్యమేమిటని పార్వతిని ప్రశ్నించారు. నేను హిమవంతుని పుత్రికను సాక్షాత్ పరమేశ్వరుని ఇల్లాలిని. శివుని సతిగా నా నాథునితో సమానమగు యోగ్యతను పొందగోరి మీ ఆశ్రమానికి వచ్చినదానను అన్నది పార్వతి. మహర్షులారా ! నేను ఆశించిన ఫలమును పొంది శివుని అర్ధాంగినై తరించుటకు తగిన వ్రతమును నాకు ఉపదేశించుడని పార్వతి వారిని కోరుకున్నది.

అందుకు గౌతముడు పార్వతీ ఈప్సితార్ధదాయకమగు ఉత్తమ వ్రతమొకటున్నది. అది కేదారేశ్వర వ్రతము. నీవా వ్రతమును ఆచరించి మనోభీష్ట సిద్ధిని పొందవలసిందన్నాడు గౌతముడు. వ్రతవిధానమును వివరించమని పార్వతి గౌతముడ్ని కోరింది. ఈ తీరున వ్రతమాచరించిన వారిని శివుడు అనుగ్రహించి మనోభీష్టసిద్ధిని కలుగచేయునని గౌతముడు పార్వతికి వివరించాడు.

గౌతమ మహర్షి చెప్పిన విధి విధానములను అనుసరించి పార్వతి కేదారేశ్వర వ్రతాన్ని నిష్ఠగా భక్తితో చేసింది. పరమేశ్వరుడు సంతుష్టాంతరంగుడై ఆమె అభీష్టానుసారం తనమేనులో సగభాగము పార్వతికి అనుగ్రహించెను. అంత జగదాంబ సంతుష్టాంగ తరంగయై భర్తతో నిజనివాసము కైలాసమున కోరెను.

కొంతకాలమునకు శివభక్త పరాయుణడగు చిత్రాంగదుడను గంధర్వుడు నందికేశ్వరుని వలన కేదారేశ్వర వ్రతమును దాని మహత్తును విన్నవాడై మనుష్యలోకమునకు దానిని వెల్లడిచేయగోరి దివినుండి భువికేతించి ఉజ్జయినీ నగరంలో ప్రవేశించి ఆ నగరాన్ని పరిపాలిస్తున్న రాజు వజ్రదంతునకు కేదారవ్రత విధానాన్ని వివరించాడు. వజ్రదంతు ఆ వ్రతమును ఆచరించి శివానుగ్రహముతో సార్వభౌముడయ్యాడు.

ఆతదనంతరం ఉజ్జయినీ నగరంలో గల వైశ్యునకు పుణ్యవతి, భాగ్యవతి యను ఇరువురు కుమార్తెలు గలరు. వారు ఒకనాడు తండ్రిని చేరి జనకా మాకు కేదార వ్రతము చేయుటకు అనుజ్ఞనిమ్మని అడిగారు. అందుకాతడు బిడ్డలారా ! నేను దరిద్రుడను. సామాగ్రులను సమకూర్చగల పాటివాడను కాను. మీరా ఆలోచనను మానుకోండని పలికెను. అందుకా వైశ్యపుత్రికలు నీ ఆజ్ఞయే మాకు ధనము అనుజ్ఞ నియ్యవలసినదని కోరుకున్నారు. వారిరువురు ఒక వటవృక్షం క్రింద కూర్చుని తోరము కట్టుకొని పూజను భక్తితో చేసుకున్నారు. మహేశ్వరుడు వారలకు పూజాసామాగ్రిని అనుగ్రహించాడు. వారు కల్పోక్తముగా వ్రతమాచరించారు. శివుడు సాక్షాత్కరించి వారికి ఐశ్వర్యములు, సుందర రూపములను ప్రసాదించి అంతర్హితుడయ్యాడు.

ఆ వైశ్య పుత్రికలకు యుక్తవయసు వచ్చింది. సౌందర్య సోయగం కలిగిన ఆ వైశ్య పుత్రికలో పెద్దామె పుణ్యవతిని ఉజ్జయినీ నగర మహారాజు, చిన్నామె భాగ్యవతిని చోళభూపాలుడు వివాహం చేసుకున్నారు. వారి తండ్రియగు వైశ్యుడు ధనధాన్య సమృద్ధితో రాజభోగములతో పుత్రులను పొంది సుఖంగా జీవిస్తున్నాడు. మరికొంత కాలానికి చిన్నకుమార్తె భాగ్యవతి ఐశ్వర్య మదోన్మతురాలై కేదార వ్రతాన్ని మరచిపోయింది. అందువల్ల ఈశ్వరానుగ్రహం కోల్పోయింది. ఆమె భర్త ఆగ్రహానికి గురైంది, ఆమె భర్త ఆమెను, కుమారుడ్ని రాజ్యము నుండి వెడలగొట్టివేసాడు. ఆమె పడరాని పాట్లు పడుతూ ఒక బోయవాని ఇంట ఆశ్రయం పొందింది. ఒకనాడు ఆమె తన కుమారుడ్ని చేరబిలిచి నాయనా నీ పెద్దతల్లి ఉజ్జయినీపురం మహారాణి ఆమె వద్దకు వెళ్ళి మన దీనస్థితిని వివరించి ఆమెను సహాయమర్థించి తీసుకొని రావలసిందని చెప్పి పంపించింది. అతడు ఉజ్జయినీకి వెళ్ళి తమ దుస్థితిని వివరించాడు. ఆమె కొంత ధనమిచ్చి కుమారుడ్ని సాగనంపింది. అతడు తిరిగివస్తుండగా మార్గమధ్యమందు మహేశ్వరుడు చోరుని రూపంలో వానిని అడ్డగించి అతని వద్ద గల ధనాన్ని కొల్లగొట్టాడు. అతడు జరిగిన దానికి మిక్కిలి విచారించి మరల పెద్దతల్లి వద్దకు వెళ్ళి జరిగిన సంగతిని వివరించాడు. ఆమె మరలా కొంత ధనాన్నిచ్చి పంపింది. ఈ పర్యాయము కూడా మార్గమధ్యమందు చోరురూపుడైన శివుడా సొమ్మును తీసుకొనిపోయాడు. మరల అతడు పెద్దతల్లి వద్దకు బయలుదేరగా అంతర్వాహిని నుండి ఈశ్వరుడు ఓయి ! నీవు ఎన్నిసార్లు నీ పెద్దతల్లి నడిగి సొమ్ము తెచ్చుకున్నా నీ తల్లి కేదార వ్రతమును మానివేసిన కారణంగా ఆ సొమ్ము మీకు దక్కదని హెచ్చరించాడు. ఆ మాటలు విన్న అతడు తిన్నగా పెద్దతల్లి వద్దకు వెళ్ళి తాను విన్న మాటలను తెలియచెప్పాడు.

అప్పుడామే బాగా ఆలోచించి అతని చేత కేదారవ్రతం చేయించి డబ్బిచ్చి పంపింది. తల్లితో కేదార వ్రతం చేయవలసినదిగా చెప్పమన్నది. అతడా ప్రకారం తల్లి వద్దకు వెళ్ళి పెద్దతల్లి ఇచ్చిన సొమ్మును ఇచ్చి వ్రతం చేయవలసినదని పెద్దమ్మ చెప్పిన మాటలను చెప్పాడు. గుర్తు కలిగిన భాగ్యవతి భక్తితో కేదారవ్రతాన్ని చేసింది. ఆమె భర్త మందీ మార్బలముతో వచ్చి ఆమెను, కుమారుడ్ని రాజధానికి తీసుకొని వెళ్ళాడు. భాగ్యవతి ప్రతి సంవత్సరం కేదారవ్రతం చేస్తూ శివానుగ్రహం పొంది సుఖశాంతులతో సౌభాగ్య సంపదలతో జీవిస్తున్నది.

ఎవరు ఈ కేదారేశ్వర వ్రతమును నియమనిష్ఠలతో కల్పోక్తముగా చేయుదురో, ఎవరైనా ఈ కథ చదివిన, విన్న అట్టివారు ఎట్టి కష్టములు లేని వారై సుఖముగా జీవించి అంత్యమున శివసాన్నిధ్యము పొందుదురు.

**శ్రీ కేదారేశ్వర వ్రతం సమాప్తం.**